తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 26
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 07-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me



**తెలంగాణ గొప్ప ప్రజాకవిని కోల్పోయింది. సీఎం కేసీఆర్**
తెలంగాణ రాష్ట్ర గొప్ప కవిని కోల్పోయిందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో కూడా గద్దర్ కీలక పాత్ర పోషించారని అన్నారు.



**గద్దర్ మరణ బాధాకరం మంత్రి కేటీఆర్**
ఉద్యమ నాయకుడు, ప్రజా గాయకుడు గద్దర్ మృతి చెందడం బాధాకరమని తెలంగాణ మంత్రి కేటీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో గద్దర్‌తో కలిసి పని చేశామని, తన గళంతో కోట్ల మందిని గద్దర్ ఉత్తేజపరిచారన్నారు. గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



**గద్దర్‌కు పవన్ కల్యాణ్ నివాళి**
ప్రజా యుద్దనౌక గద్దర్‌కు జనసేన అధినేత, నటులు పవన్ కళ్యాణ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎమోషనల్ అయ్యారు. గద్దర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుతెచ్చుకున్నారు. చాలా చిన్న వయస్సులో తనలో ప్రేరణను కలిగించిన ఓ మెంటర్‌ను కోల్పోయానన్నారు. గదర్ కుటుంబ సభ్యుల్ని పవన్ ఓదార్చారు.



**ప్రజా ఉద్యమంలో ఒక శకం ముగిసింది : చంద్రబాబు**
గద్దర్ మృతి పట్ల ఏపీ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. పాటతో ప్రజా చైతన్యానికి కృషి చేసిన విప్లవకారుడు గద్దర్ అని పేర్కొన్నారు. గద్దర్ తన గాత్రం ప్రజలను సంఘటితం చేశారని గుర్తు చేశారు. ఆయన మృతితో ప్రజా ఉద్యమంలో ఒక శకం ముగిసిందని పేర్కొన్నారు.



**గద్దర్ మృతికి చిరంజీవి, బాలకృష్ణ సంతాపం**
గద్దర్ మృతిపై పలువుర రాజకీయ నేతలు, సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మృతిపై మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్‌లు సంతాపం వ్యక్తం చేశారు.




**గద్దర్‌కు తెలుగుజాతి సెల్యూట్ చేస్తోంది: జగన్**
గద్దర్ మృతిపై సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఉహించలేనిదన్నారు. బడుగు, బలహీన వర్గాల విప్లవ స్ఫూర్తి గద్దర్ అని పేర్కొన్నారు. ఆయన నిరరంతరం సామాజిక న్యాయం కోసం పరితపించారని కొనియాడారు. సామాజిక న్యాయ ప్రవక్తల భావాలు, మాటలు వారి జీవితాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూ జీవించే ఉంటాయన్నారు. గద్దర్ కుటుంబానికి అందరూ బాసటగా నిలవాలన్నారు. గద్దర్‌కు తెలుగుజాతి సెల్యూట్ చేస్తోందన్నారు జగన్.



**గద్దర్ మరణాన్ని తట్టుకోలేకపోతున్నాం : రేవంత్ రెడ్డి**
దశాబ్దాల కాలంగా ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న గద్దర్ మరణం తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటు అన్నారు రేవంత్ రెడ్డి. గద్దర్ మృతికి సంతాప సూచకంగా కాంగ్రెస్ శ్రేణులు అన్ని మండల కేంద్రాలలో, ముఖ్య కూడళ్లలో గద్దర్ చిత్ర పటాలు పెట్టి నివాళులు అర్పించాలని.. కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గద్దర్ తెలంగాణ పోరాట యోధుడు.. తెలంగాణ సాధన కోసం తన ఆట, పాటలతో జనాన్ని ఉత్తేజపరిచారని కొనియాడారు. గాంధీ కుటుంబం పట్ల అపార అభిమానులు ఉన్న వ్యక్తి గద్దర్ అని.. ఇటీవలే ఖమ్మంలో గద్దర్ రాహుల్ గాంధీతో ఎంతో ఆప్యాయంగా ఉన్న.. ఆయన మరణాన్ని తట్టుకోలేక పోతున్నామన్నారు.



**ప్రజల పాటకి జోహార్. ఉద్యమగీతానికి జోహార్. గద్దర్ అమర్ రహే : నారా లోకేశ్**
ప్రజా గాయకుడు గద్దర్ గొంతు మూగబోయిందని సమాచారం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను అన్నారు టీడీపీ నేత నారా లోకేశ్. విప్లవోద్యమాలకి తన పాటనిచ్చారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ గళం అయిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ స్మృతిలో నివాళులు అర్పిస్తున్నాను ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.



# గద్దర్ గళం మూగబోయింది

ప్రజాయుద్దనౌక, బాధిత, పీడిత వర్గాల పాటగాడు, విప్లవకారుడు గద్దర్ ఆకస్మిక మరణం చెందారు. గద్దర్ అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. 1949 తూప్రాన్‌లో జన్మించారు. గద్దర్‌గా ప్రసిద్ధి చెందారు, ఒక భారతీయ కవి, విప్లవ బాలడీయర్, ఉద్యమకారుడు. 1987లో కారంచేడు దళితులహత్యలపై పోరాడిన గద్దర్.. నకిలీ ఎన్‌కౌంటర్లను తీవ్రంగా వ్యతిరేకించారు. తరువాత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో చేరి.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు గద్దర్. తన పాటలతో ఉద్యమాలకు ఊపుతెచ్చారు గద్దర్. 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై హత్యాయత్నం జరిగింది. ఇక అమ్మ తెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద పాటలతో.. తెలంగాణ ఉద్యమాలకు ఊపుతెచ్చారు గద్దర్. నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా అనే.. పాటకు నంది అవార్డు వచ్చింది. కాని నంది అవార్డును తిరస్కరించారు గద్దర్. మాభూమి సినిమాలో వెండి తెరపై కనిపించారు గద్దర్. జననాట్యమండలి వ్యవస్థాపకుల్లో గద్దర్ కూడా ఒకరు. నిజామాబాద్, హైదరాబాద్‌లో గద్దర్ విద్యాభ్యాసం జరిగింది. 1975లో కెనరాబ్యాంక్‌లో ఉద్యోగం చేశారు గద్దర్.



**జయభేరి, హైదరాబాద్ :**

**అధికార లాంఛనాలతో గద్దర్ అంత్యక్రియలు**
గద్దర్ మృతికి తెలంగాణ అసెంబ్లీ సంతాపం ప్రకటించింది. గద్దర్ మరణం బాధాకరమన్నారు మంత్రి కేటీఆర్. తన గళంతో కోట్ల మందిని గద్దర్ ఉత్తేజపరిచారని కొనియాడారు. గద్దర్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు గద్దర్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రేపు మ.12 గంటలకు గద్దర్ అంతిమయాత్ర జరగనుంది. ఎల్బీ స్టేడియం నుంచి ఇంటి వరకు అంతిమయాత్ర ఉంటుంది. గద్దర్ ఆఖరి కోరిక మేరకు అల్వాల్ మహాబోధి స్కూల్ గ్రౌండ్‌లో అంత్యక్రియలు జరగనున్నాయి.

**గద్దర్ పాటకు నంది అవార్డ్**
అమ్మ తెలంగాణమా, పొడుస్తున్న పొద్దుమీద పాటలతో ఉద్యమాలకు ఊపుతెచ్చారు గద్దర్. నీ పాదం మీద పుట్టుమచ్చనై.. పాటకు నంది అవార్డు కూడా వచ్చింది. అయితే ఈ నంది అవార్డ్‌ను గద్దర్ తిరస్కరించారు.

**గద్దర్‌కు భార్య, ముగ్గురు పిల్లలు**
ప్రజా గాయకుడు గద్దర్ ఆరోగ్యంతో కన్నుమూశారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లులు ఉన్నారు.

**గద్దర్ మృతిపై అపోలో ఆస్పత్రి వైద్యులు ప్రకటన**
గద్దర్ మృతిపై అపోలో ఆస్పత్రి వైద్యులు ప్రకటన విడుదల చేశారు. జూలై 20న గద్దర్ గుండెపోటుతో ఆస్పత్రిలో చేరినట్లు తెలిపారు. ఆగస్టు 3న గద్దర్‌కు బైపాస్ సర్జరీ చేసినట్లు వెల్లడించారు. చాలాకాలంగా ఆయన ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల సమస్యతో గద్దర్ మృతి చెందినట్లు అపోలో వైద్యులు ప్రకటించారు. గద్దర్ మృతదేహాన్ని ఆస్పత్రి నుంచి ఇంటికి తరలించారు.

**పాతికేళ్ల క్రితం గద్దర్‌పై హత్యాయత్నం**
పాతికేళ్ల క్రితం గద్దర్‌పై హత్యాయత్నం జరిగింది. 1997 ఏప్రిల్ 6న గద్దర్‌పై కాల్పులు జరిపారు దుండగులు. సికింద్రాబాద్‌లోని వెంకటాపురంలో ఆయన ఇంటికొచ్చిన ఐదుగురు అగంతకులు ఐదురౌండ్ల కాల్పులు జరిపి పారిపోయారు. బుల్లెట్ గాయాలైన గద్దర్‌కు ఆనాడు గాంధీ ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ జరిగింది. ఆయన శరీరం నుంచి నాలుగు బుల్లెట్లను తొలగించగా, మరో బుల్లెట్‌ను బాడీలోనే ఉంచుకొని చివరివరకు జీవించారు గద్దర్. గద్దర్‌పై హత్యాయత్నం జరిగి 25ఏళ్లు దాటినా నిందితుల్ని ఇప్పటివరకూ పట్టుకోలేకపోయారు పోలీసులు. అసలు, కాల్పులు జరిపింది ఎవరో? ఎవరు చేయించారో? ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయింది. అయితే, ఈ కేసును రీఓపెన్ చేసి నిందితులెవరో తేల్చాలని అనేకసార్లు ప్రభుత్వాలను, పోలీస్ ఉన్నతాధికారులను కోరారు గద్దర్. గద్దర్‌పై కాల్పులు జరిపిన అగంతకులు... అప్పుడు గ్రీన్ టైగర్స్‌గా ప్రకటించుకున్నారు. అయితే, గద్దర్‌పై కాల్పులు జరిపింది నయీమ్ ముఠానేనని అప్పట్లో ప్రచారం జరిగింది. గద్దర్ కూడా నయీం మనుషుల పనేనంటూ ఆరోపించారు. దీనిపై సిట్ ఏర్పాటు చేసినా నిందితుల్ని మాత్రం పట్టుకోలేకపోయారు పోలీసులు.

**ఆస్పత్రి వద్దకు నేతలు, ప్రజా సంఘాల నాయకులు**
టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న.. విమలక్క తదితరులు ఆస్పత్రి వద్దకు చేరుకుని గద్దర్‌కు నివాళులు అర్పిస్తున్నారు. పలు ప్రజా సంఘాల నాయకులతో పాటు కళాకారులు.. ఆసుపత్రి వద్దకు చేరుకుని.. డప్పుడు కొడుతూ గద్దరన్న నీకు మరణం లేదని నినాదాలు చేస్తున్నారు.

**గద్దర్ మృతికి తెలంగాణ అసెంబ్లీ సంతాపం**
ప్రముఖ ప్రజా గాయకుడు గద్దర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేస్తుండగా, తాజాగా తెలంగాణ అసెంబ్లీ కూడా సంతాపం ప్రకటించింది. గద్దర్ మృతి చాలా బాధాకరమని మంత్రి కేటీఆర్ అన్నారు. ఉద్యమ సమయంలో గద్దర్‌తో కలిసి పని చేసినట్లు తెలిపారు.

**ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివదేహం**
ప్రజల సందర్శనార్థం ఎల్బీ స్టేడియంలో గద్దర్ పార్థివదేహాన్ని ఉంచనున్నారు. రేపటి వరకు ఆయన పార్థివదేహం ఎల్బీ స్టేడియంలో ఉండనుంది.



## అంత్యక్రియలు ఎక్కడంటే..?

**గద్దర్ చివరి మాటలు గుర్తు చేసుకొని గుండెలవిసేలా రోదించిన విమల..!**
నాకేం కాదు.. నువ్వు ధైర్యంగా ఉండు.. సర్జరీ సక్సెస్ అయితది.. ఆరోగ్యంగా తిరిగొస్తా.. ఇంకో పదేళ్లు బతుకుతాను.. ఆరోగ్యం జాగ్రత్త.. ఇవీ ప్రజా యుద్ధనౌక గద్దర్ చివరిసారిగా తన సతీమణి విమలకు చెప్పిన మాటలు. అనుకున్నట్లుగానే గుండె ఆపరేషన్ విజయవంతంగా జరిగింది కానీ.. నాకేం కాదు.. నువ్వు ధైర్యంగా ఉండు.. సర్జరీ సక్సెస్ అయితది.. ఆరోగ్యంగా తిరిగొస్తా.. ఇంకో పదేళ్లు బతుకుతాను.. ఆరోగ్యం జాగ్రత్త.. ఇవీ ప్రజా యుద్ధనౌక గద్దర్ చివరిసారిగా తన సతీమణి విమలకు చెప్పిన మాటలు. అనుకున్నట్లుగానే గుండె ఆపరేషన్ విజయవంతంగా జరిగింది కానీ.. పదేళ్లు బతుకుతానన్న ఆ గొంతుక పదిరోజులకే మూగబోయింది. చివరిసారిగా ఆస్పత్రిలో తనతో మాట్లాడిన మాటలు గుర్తుచేసుకొని గుండెలు పగిలేలా రోదించారు. ఈ మాటలు విన్న గద్దర్ అభిమానులు, కవులు, కళాకారులు, సామాన్య ప్రజల కంట కన్నీళ్లు ఆగట్లేదు.!

**పదేళ్లని చెప్పి..!**
'నాకేం కాదు.. మంచిగా ఆరోగ్యంగానే వస్తా బిడ్డా అన్నాడు. నాన్నా పదేళ్లు బతుకతా అన్నాడు.. శనివారం సాయంత్రమే నేను మాట్లాడాను.. బాగున్నావా అన్నాను.. నువ్వెలా ఉన్నావ్.. బాగున్నావా అని అడిగాడు. ఎంత బాధ ఉన్నా.. ధైర్యంగా ప్రోగ్రామ్ పోయి వస్తుండె. ఆస్పత్రికి వెళ్లేప్పుడు మేం భయపడితే.. ధైర్యం చెప్పి పోయిండు. పదిరోజులు ఆగుతాను.. ఇప్పుడే గుండె ఆపరేషన్ చేసుకోను అని డాక్టర్ల చుట్టూ తిరుగుతుండే. ఇప్పుడే చేస్తామని డాక్టర్లు చెప్పారు. ఇప్పుడు ఇలా జరిగిపోయింది. నేనున్నా కదా నీకేం కాదు అని చెబుతుండేవాడు.. నేను ఆరోగ్యంగా వస్తా.. ఇంకా పదేళ్లు బతుకుతాను అని చెప్పిండు.. పదేళ్లు పోయి కనీసం పదిరోజులకే కూడా లేకుండా ఇలా పోయిండు. ఎందుకు పోయిండో.. ఏమో.. దేవుడు చిన్న చూసిండు' అని గుండెలవిసేలా విమల రోధించారు.

**చివరి కోరిక మేరకే..!**
అల్వాల్‌లో గద్దర్ స్థాపించిన స్కూల్ యుద్ధనౌక అంత్యక్రియలు జరగనున్నాయి. మహాబోధి విద్యాలయంలో అంత్యక్రియలు నిర్వహించాలని గద్దర్ భార్య విమల సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు, టీపీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవలే ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ మహాబోధి విద్యాలయంలోనే తన అంత్యక్రియలు నిర్వహించాలని స్వయాన గద్దరే చెప్పారు. ఆయన చివరి కోరిక మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే.. ఈ అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు.. గద్దర్ కుటుంబ సభ్యులతో మాట్లాడి సంబంధించిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎం ఆదేశించారు. కాగా.. గద్దర్ అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు, కవులు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.



# మణిపూర్‌లో ఇంకా చల్లారని హింస

## పెద్ద ఎత్తున బలగాలను మోహరించిన కేంద్రం

**జయభేరి, మణిపూర్ :**

మణిపూర్‌లో ఇంకా అల్లర్లు చల్లారలేవు. మళ్లీ పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందుకోసం ముందు జాగ్రత్తగా 10 కంపెనీల బలగాలను ఆగమేఘాల మీద మణిపూర్‌కు తరలించింది. శనివారం రోజున బిష్ణుపూర్ జిల్లాలోని దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గరు ప్రాణాలు కోల్పోయారు. మృతులను క్వాక్టా అనే ప్రాంతానికి చెందిన మెయిటీలుగా గుర్తించారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో మెయిటీ వర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కుకీ వర్గానికి చెందిన ఇళ్లకు నిప్పులు పెట్టేశారు. అయితే మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్రం అదనపు బలగాలను మోహరించింది. మే 3 న మెయిటీ, కుకీల మధ్య తలెత్తిన ఘర్షణలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అక్కడ హింసాత్మక ఘటనలు మరింత పెరగడంతో కేంద్రం దాదాపు 40 వేల మంది ఆర్మీ, పారమిలటరీ దళాలను అలాగే కేంద్ర సాయుధ బలగాలను మణిపూర్‌లో రంగలంకి దించింది. అక్కడక్కడ పలు ప్రాంతాల్లో ఘర్షణలు జరిగినప్పటికీ.. హింస మాత్రం తగ్గింది. ఇప్పుడు ముగ్గురు మెయిటీ వర్గానికి చెందిన వారపై కాల్పులు జరపడంతో కేంద్రమ భద్రతను మరింత పెంచింది. అలాగే మణిపూర్‌లోని కొన్ని మహిళా సంస్థలు భద్రతా బలగాల కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని సీఏపీఎఫ్ తెలిపింది. ఇదిలా ఉండగా మణిపూర్ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతోందోనని దేశవ్యాప్తంగా ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొంది.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



## చంద్రబాబు.. జగన్‌కు ధన్యవాదాలు

**జయభేరి, హైదరాబాద్ :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి పక్క రాష్ట్రంలోని చంద్రబాబు, జగన్‌కు అర్థమైంది. కానీ రాష్ట్రంలోని విపక్షాలకు అర్థం కావడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లె, పట్టణ ప్రగతిపై శాసనసభలో చేపట్టిన స్వల్ప కాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు.హైదరాబాద్ అభివృద్ధిని, భూముల విలువను చంద్రబాబు గుర్తించారు. తెలంగాణలో ఎకరం అమ్మితే ఏపీలో 100 ఎకరాలు కొనొచ్చు అని చంద్రబాబు అన్నారు. తెలంగాణ అభివృద్ధిని ఒప్పుకున్న చంద్రబాబుకు ధన్యవాదాలు. కేసీఆర్‌కు రైతులపై ప్రేమ ఉన్నందునే మీటర్లకు ఒప్పుకోలేదని చంద్రబాబు అన్నారు. తెలంగాణలో శాంతిభద్రతలను ఏపీ సీఎం జగన్ కూడా మెచ్చుకున్నారు. దిశ ఘటన విషయంలో ఐ సెల్యూట్ టు కేసీఆర్ అని జగన్ కూడా అన్నారు. తెలంగాణ శాంతి భద్రతలను మెచ్చుకున్న జగన్‌కు కూడా ధన్యవాదాలు. జగన్, చంద్రబాబుకు అర్థమైన విషయాలు విపక్షాలకు అర్థం కావట్లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఎస్ ఆర్ డిజి స్కూల్ లో అమానుషం

### విద్యార్థిని తో అసభ్యంగా ప్రవర్తించిన పీఈటీ

**జయభేరి, రంగారెడ్డి :**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో దారుణం జరిగింది. అత్తాపూర్ ఎస్ ఆర్ డిజి స్కూల్ లో 8 తరగతి విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తన ఘటన వెలుగులోకి వచ్చింది. పీఈటీ విష్ణు ఒక విద్యార్థిని తో అసభ్యంగా ప్రవర్తించి, దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం. విద్యార్థినికి ఫోన్లు చేసి ఇబ్బంది పెట్టాడు. విషయం తల్లిదండ్రులకు విద్యార్థిని చెప్పింది. స్కూల్ వద్దకు చేరుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు, స్కూల్ లో ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేసారు. కంప్యూటర్ రూమ్ ను పగలగొట్టారు.స్కూల్ లో ఉన్న ప్రిన్సిపాల్, ఇతర ఉపాధ్యాయుల పై దాడి చేసారు.పీఈటీ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పారిపోయాడు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ లో విద్యార్థిని తల్లిదండ్రులు పిర్యాదు చేసారు.

## ఆర్టీసీ ఆస్తులను అమ్మే ప్రయత్నం జరుగుతోంది

**జయభేరి, కరీంనగర్ :**

గవర్నర్ భుజాలపై తుపాకీ పెట్టి కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. రేపు ఎదైనా సమస్య వస్తే గవర్నరే బాధ్యత వహిస్తారు. అర్టీసి ఆస్తులు అమ్మే ప్రయత్నం జరుగుతుందని ఎంపి బండి సంజయ్ అన్నారు. పంట నష్టం గురించి మాట్లాడుకోవద్దనే అర్టీసి విలినం అంశం లేవనెత్తారు.ముఖ్యమంత్రి ది రాక్షస బుద్ధి. గవర్నర్ ని బదనం చేసే పనిలో ఉన్నాడు. ఆర్టీసి కార్మికులకి న్యాయం చేసే అంశాన్ని గవర్నర్ పరిశీలిస్తున్నారు. ఆర్టీసి కార్మికులు దయచేసి అలోచించాలి. రెండు రోజులలో అర్టీటి విలినం చేస్తే రేపు న్యాయపరమైన ఇబ్బందులు వస్తే గవర్నర్ బాధ్యతలు వహించాలి. అర్టీసి ఆస్తులని లీజు పేరా దోచుకునే కుట్ర జరుగుతోంది. ఆర్టీసి విలీనం గురించి చర్చ పెట్టాలని అయన అన్నారు.

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది

**జయభేరి, వినుకొండ :**

వినుకొండ నియోజకవర్గం వనికుంట శివారు క్యాంప్ సైట్ నుండి 175వ రోజు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించారు. మధ్యాహ్నం బొమ్మరాజుపల్లిలో సుగాలీ సామాజికవర్గం ప్రతినిధులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు.

లోకేష్ మాట్లాడుతూ సైకో జగన్ ఫ్యాక్షన్ పాలనలో ప్రజాస్వామ్యం మరోసారి ఖూనీ అయ్యింది. పోలీసుల సమక్షంలో ప్రతిపక్షంపై దాడి చేసి, బంద్ చేయడం వైకాపాకే చెల్లింది. వైసీపీ గూండా మూకలు బంద్ నెపంతో చిత్తూరులో అమర రాజా కంపెనీ బస్సుని ధ్వంసం చేసి ఉద్యోగులపై దాడి చేశారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు ఎక్కడ ఉన్నారు? బంద్ పేరుతో వైకాపా అల్లరి మూకల దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.

## దళితులందరికి దళితబందు ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్

**జయభేరి, పఠాన్ చేరు :**

సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన గుమ్మడిదల జాతీయ ప్రధాన రహదారిపై దళితులకు మద్దతుగా పఠాన్ చేరు అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నిరసనలు తెలిపారు. కొందరికే కాకుండా మండలంలో సుమారుగా ఉన్న 1200 మంది దళితులందరికి దళితబంధు ఇవ్వాలంటూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తూ లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామంటూ దళితులను మోసంచేస్తే ఊరుకునే ప్రసాకేలేదంటూ కాట శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించిన మండలంలో ఉన్న దళితులందరు భారీగా తరలి రావడంతో జాతీయ రహదారిపై 5 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు జోక్యం చేసుకొని కాట శ్రీనివాస్ గౌడుతో పాటు ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి అక్కడినుండి తరలించి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు.

# 'పోలవరం రగడ'

## ప్రాజెక్టును సందర్శించనున్న చంద్రబాబు

**చంద్రబాబు టీమ్ లేఖపై రిప్లై ఇచ్చారు పోలవరం ప్రాజెక్టు సీఈ సుధాకర్‌బాబు. ప్రాజెక్టు వద్ద వరద పరిస్థితి, జరుగుతున్న పనుల దృష్ట్యా కొంతమందికి మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. పీపీఏ, సీడబ్ల్యూసీ ఆదేశాల మేరకు ప్రాజెక్టు వద్ద 24 గంటల రక్షణ చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ప్రాజెక్టు పరివాహక, దిగువ ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.**



**జయభేరి, విజయవాడ, ఆగస్టు 06:**

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు దాదాపు ఏడాది ఉండగానే ముందే పొలిటికల్ హీట్ కొనసాగుతోంది. అధికార, ప్రతిపక్షాల పోటాపోటీ సభలు, సమావేశాలతో ఏపీ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఈ క్రమంలోనే.. ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి పేరుతో ఏపీ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులను సందర్శిస్తున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు. ఆయా ప్రాంతాల్లోని స్థానిక రైతులు, నేతలతో కలిసి ప్రాజెక్టులను పరిశీలిస్తున్నారు చంద్రబాబు.. దీనిలో భాగంగా సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు చంద్రబాబు. ఈ మేరకు.. పోలవరం ప్రాజెక్టు సందర్శనకు అనుమతి కోరుతూ ఇరిగేషన్ శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారు చంద్రబాబు ప్రైవేట్ సెక్రటరీ కృష్ణ కపర్ది. అయితే, ఈ లేఖల వ్యవహారం ఉత్కంఠ రేపుతోంది. ఇక.. చంద్రబాబు టీమ్ లేఖపై రిప్లై ఇచ్చారు పోలవరం ప్రాజెక్టు సీఈ సుధాకర్‌బాబు. ప్రాజెక్టు వద్ద వరద పరిస్థితి, జరుగుతున్న పనుల దృష్ట్యా కొంతమందికి మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. పీపీఏ, సీడబ్ల్యూసీ ఆదేశాల మేరకు ప్రాజెక్టు వద్ద 24 గంటల రక్షణ చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ప్రాజెక్టు పరివాహక, దిగువ ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే.. పోలవరం ప్రాజెక్టు వద్ద హెవీ మెషినరీతో పనులు జరుగుతున్నందున కాన్వాయ్ వెళ్ళడానికి ఇబ్బంది ఉంటుందన్నారు సీఈ సుధాకర్‌బాబు. ఈ నేపథ్యంలోనే.. పోలవరం ప్రాజెక్ట్ సేఫ్టీ దృష్ట్యా చంద్రబాబుతోపాటు 14 మందికి మాత్రమే అనుమతి ఇస్తామని వెల్లడించారు. 14 మంది జాబితాను ఐడెంటిటీ ప్రూఫ్‌లతో జిల్లా అధికారులకు ఇవ్వాలని లేఖలో కోరారు సీఈ సుధాకర్‌బాబు. ఇదిలావుంటే.. పోలవరం ప్రాజెక్టు సందర్శనపై పరిమితులు విధించడాన్ని టీడీపీ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. ఇక.. ఏపీలో ప్రాజెక్టులను వరుసగా సందర్శిస్తూ ప్రభుత్వమే టార్గెట్ విమర్శలు గుప్పిస్తున్నారు చంద్రబాబు. ఇవాళ కూడా ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌ను సందర్శించారు చంద్రబాబు. గత ప్రభుత్వ హయాంలో సీఎంగా ఉన్నప్పుడు.. సోమవారాన్ని పోలవారంగా మార్చారు చంద్రబాబు. ఏకంగా 28 సార్లు పోలవరం ప్రాజెక్టు పనులు పరిశీలించారు. రేపు సోమవారం కావడంతో.. విపక్షనేతగా పోలవరం వెళ్లాలని భావిస్తున్నారు చంద్రబాబు. మొత్తంగా... చంద్రబాబు పోలవరం టూర్ కాక రేపుతోంది. అటు.. పుంగనూరు చంద్రబాబు పర్యటన ఉద్రిక్త పరిస్థితులకు దారితీయడంతో పోలీసులు మరింత అలెర్ట్ అవుతున్నారు.

పోలవరం చంద్రబాబు టూర్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. కాగా.. చంద్రబాబు పోలవరం పర్యటన నేపథ్యంలో ఏపీ రాజకీయాలు మళ్లీ వేడెక్కే పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవలనే పోలవరంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆతర్వాత దీనిపై అంబటి రాంబాబు కూడా స్పందించి.. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటికే పోలవరం విషయంలో అటు అధికార పార్టీ వైసీపీ, ఇటు ప్రతిపక్ష పార్టీ టీడీపీ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయ్.. ఈ నేపథ్యంలో చంద్రబాబు పర్యటన హాట్ టాపిక్ గా మారింది.

# నార్త్ కొరియాలో ఓ వైపు ఆకలి కేకలు

## మరోవైపు రైఫిల్ ఎక్కుపెట్టిన కిమ్ జోంగ్ ఉన్

ప్రస్తుతం ఉత్తరకొరియాలో ఆహార సంక్షోభం నెలకొంది. అక్కడి ప్రజలు తిండి లేక అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే అక్కడ అణిచివేతతో బతుకున్న దేశప్రజలకి ఇప్పుడు ఆహార సంక్షోభం రావాడంతో నానా తంటాలు పడుతున్నారు. అయితే ప్రజలు అంత ఇబ్బందులకి గురవుతున్నప్పటికీ ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మాత్రం తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. ప్రస్తుతం ఉత్తరకొరియాలో ఆహార సంక్షోభం నెలకొంది. అక్కడి ప్రజలు తిండి లేక అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే అక్కడ అణిచివేతతో బతుకున్న దేశప్రజలకి ఇప్పుడు ఆహార సంక్షోభం రావాడంతో నానా తంటాలు పడుతున్నారు. అయితే ప్రజలు అంత ఇబ్బందులకి గురవుతున్నప్పటికీ ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మాత్రం తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు. క్షిపణి పరీక్షలు, సైనిక సమీక్షలతో బిజీగా గడుపుతున్నారు. అయితే తాజాగా అతడు దేశంలోని ఆయుధ ఫ్యాక్టరీలు, క్షిపణి ఇంజిన్ల తయారీ కేంద్రాల్లో పర్యటనలు చేశారు. దేశ రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసేందుకు ఆయుధ శక్తిని మరింత పెంచాలని అక్కడి సిబ్బందికి సూచనలు చేశారు. ఇటీవలే అగ్రరాజ్యం అమెరికాతో సహా దక్షిణ కొరియాణతో ఆ దేశానికి ఉద్రిక్తితలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆయుధ ఫ్యాక్టరీల్లోని కిమ్ పర్యటించడం చర్చనీయాంశమైంది. ఇలాంటి సందర్భంలో కిమ్ అలా పర్యటనలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అలాగే అక్కడ వ్యూహాత్మక క్రూయిజ్ క్షిపణి ఇంజన్ల తయారీ కేంద్రంతో సహా ఇతర ఆయుధ ఫ్యాక్టరీలు.. గగనతల వాహనాలు.



భారీ రాకెట్ లాంచర్లకు అవసరమయ్యే పనిముట్ల తయారీ కేంద్రాలను వరుసగా మూడు రోజుల పాటు కిమ్ జోంగ్ ఉన్ సందర్శించాడు. ఈ విషయాన్ని అక్కడి అధికారిక మీడియా అయినా కేసీఎన్ఏ వెల్లడించింది. కిమ్ ఇటీవల పాల్గొన్న విషయాలకు సంబంధించి అనేక విషయాలను తెలిపింది. ఇదిలా ఉండగా కొన్ని ఆయుధాలను కూడా కిమ్ స్వయంగా పరిశీలన చేశారు. మరో విషయం ఏంటంటే అక్కడా మిగతా దేశాల్లాగా అనేక మీడియా ఛానళ్లు ఉండవు. కేవలం అధికారిక మీడియా మాత్రమే ఉంటుంది. అది కూడా కిమ్‌కు అనుకూలంగా వార్తలు ఇస్తుంది. కిమ్ ఎలాంటి అరచకాలకు పాల్పడ్డా కూడా అందుకు మీడియా సానుకూలంగానే స్పందిస్తుంది. ఇదిలా ఉండగా తమ శైలికి అనుగూణంగా వ్యూహాత్మక ఆయుధాలను అభివృద్ధి చేయాలని.. అందుకోసం అత్యాధునిక టెక్నాలజీ కలిగిన ఇంజిన్లను తయారుచేయాలని కిమ్ జోంగ్ ఉన్ నిపుణులకు సూచించినట్లు కేసీఎన్ఏ తెలిపింది. భారీగా దాడులు చేసేందకు వినియోగించే రాకెట్లను.. అత్యాధునిక క్రూయిజ్ క్షిపణిలతో పాటు ఇటీవలే నూతనంగా అందుబాటులోకి వచ్చినటువంటి ఖండాతర బాలిస్టిక్ క్షిపణిని కూడా కిమ్ జోంగ్ ఉన్ పరిశీలించారు. అక్కడ ఉన్న పలు ఆయుధ ఫ్యాక్టరీల్లో అతడు రైఫిళ్ల పనితీరును స్వయంగా పరిశీలన చేశాడు. అయితే ఇందుకు సంబంధించిన ఫోటోలనే అక్కడి మీడియా విడుదల చేసింది. ఓ వైపు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే ఆ దేశ అధ్యక్షుడు మాత్రం ఆయుధాలను పరిశీలించడం.. మరిన్ని క్షిపణులు అభివృద్ధి చేయాలని చెప్పడం గమనార్హం.

# పెద్దిరెడ్డి మంత్రా.. కాంట్రాక్టరా

**జయభేరి, చిత్తూరు :**

సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, నారా చంద్రబాబు నాయుడి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

తరువాత చంద్రబాబు మాట్లాడుతూ మంత్రి దోపిడీని ప్రశ్నిస్తే దాడిచేస్తారా? పెద్దిరెడ్డి మంత్రా... కాంట్రాక్టరా అని ప్రశ్నించారు. దోపిడీలో జగన్ రెడ్డి తర్వాత స్థానం పెద్దిరెడ్డిదే. పెద్దిరెడ్డి నాలుగేళ్లలో రూ.40వేలకోట్లుదోచేశాడు.. టీడీపీ రాగానే దోచిందంతా కక్కిస్తా. ముఖ్యమంత్రికి గండికోట తెలియదు.. పులివెందులకు నీళ్లు ఎలావస్తాయో తెలియదు. రాయలసీమలో 102, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 25 ప్రాజెక్టుల్ని జగన్ రద్దుచేశాడని ఆరోపించారు. "నీళ్లకోసం రాయలసీమ వాసులు గతంలో ఎన్నో ఆందోళనలు చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ వచ్చాక సీమ దశ, దిశా తిరగరాశారు. ఇప్పుడు మేం సాగునీటి ప్రాజెక్టులపై యుద్ధభేరికి పిలుపునిస్తే, వైసీపీ వాళ్లు రణభేరి ప్రకటించి, మా రక్తం పారించాలని చూస్తున్నారు. ప్రజల్లో వచ్చిన తిరుగుబాటు చూశాక, మీ పాపాలు పండాయని అర్థమైంది. మీరు ఎన్నిచేసినా ఈ ప్రాంతంలో మనుగడ సాగించలేరు. మీరు ఇంకా ఎక్కువచేస్తే, ప్రజలు మిమ్మల్ని తీవ్రంగా ప్రతిఘటిస్తారు. ఓపిక సహనం ఉంటాయి. ఏదైనా పరాకాష్టకు వెళ్లినప్పుడు ప్రజలు తిరగబడితే, వారిని ఆపడం ఎవరితరం కాదు.

ప్రభుత్వం సాగించే విధ్వంసకాండలో సమిధలుగా కావద్దని పోలీసులకు విజ్ఞప్తిచేస్తున్నా. కొందరు రాజకీయ నేతల దుష్టఆలోచనలకు మీరు పావులుగా మారి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయవద్దండి. పోలీస్ వ్యవస్థకు చెడ్డపేరు తేవద్దండి. పై అధికారులు లాలూచీ పడొచ్చు... మీరు అలా పడకండని అన్నారు. దృఢసంకల్పంతో వ్యవహరిస్తాను కాబట్టే, 40 ఏళ్లు రాజకీయ జీవితంలో అనుకున్నది చేసుకుంటూ ముందుకెళ్తున్నా. ఎప్పుడూ వెనుతిరిగి చూడలేదు.

నేను ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి, ఇక్కడే రాజకీయం చేశాను. నిన్న ఎక్కడా జరగనిరీతిలో నాపై దాడి జరిగింది. వాళ్లలో నిరాశానిస్పృహలు పెరిగాయని అర్థమైంది. ఈ నాలుగేళ్లలో జరిగిన విధ్వంసం... ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా మీ ముందుకొచ్చాను. ఆంధ్రప్రదేశ్ లోని 5 ప్రధాన నదులైన వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల్ని అనుసంధానం చేస్తే రాష్ట్రంలో నీటి కొరత అనేదే ఉండదని అయన అన్నారు. తరువాత అయన వివిధ ప్రాజెక్టుల వ్యయం, నిర్మాణం, నీటి నిలువ, తరలింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చూపించారు.



## తెలంగాణలో కాంగ్రెస్ గెలిచే స్థానాలు ఇవే..

**జయభేరి, హైదరాబాద్ ఆగస్టు 6 :**

తెలంగాణలో ఎన్నికల మూడ్ వచ్చేసింది. అన్ని పార్టీలు ఎన్నికల వ్యూహరచన మొదలుపెట్టాయి. కదనరంగంలో నేతలంతా పూర్తిగా క్రియాశీలకమయ్యారు. ప్రధాన పార్టీలన్నీ గెలుపు గుర్రాల కోసం వేటను కొనసాగిస్తున్నాయి. ఎక్కడెక్కడ పార్టీ పరిస్థితి ఏవిధంగా ఉందో లెక్కలుకడుతున్నాయి. ఇందుకోసం సర్వేలు చేయించుకుంటున్నాయి. తెలంగాణ ఇచ్చిన పార్టీగా ఈసారి ఎలాగైనా తెలంగాణను హస్తగతం చేసుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థుల వేట మొదలుపెట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు టీమ్ సర్వే చేపట్టి కీలక రిపోర్టును ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్‌కి అందజేసింది. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై ఈ టీమ్ నివేదికను రూపొందించింది.రిపోర్ట్‌లో ఏముందంటే..119 సీట్లను 3 భాగాలుగా సునీల్ విభజన:A. కేటగిరీలో 41 స్థానాలు,B. కేటగిరీలో 42 స్థానాలు,C. కేటగిరీలో 36 స్థానాలు.ఏ కేటగిరీలోని స్థానాలను కాంగ్రెస్ పార్టీ గన్‌షాట్‌గా గెలుచుకుంటుందని సునీల్ కనుగోలు టీమ్ అంచనావేసింది. ఇక బీ కేటగిరీలో కొంచెం కష్టపడితే గెలిచే స్థానాలుగా పేర్కొంది. సీ కేటగిరీ సీట్లలో బలహీనంగా ఉందని పేర్కొన్నారు. బీ కేటగిరీ స్థానాల్లో గెలిస్తేనే పార్టీ అధికారంలోకి వస్తుందని రిపోర్ట్‌లో సూచించారు. బీ కేటగిరీ సీట్లలో బలం పెంచుకునేందుకు పార్టీ నేతలకు సునీల్ టీమ్ దిశానిర్దేశనం చేసింది.

**ఈ నెలలోనే మొదటి జాబితా?**

మరోవైపు.. శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కేసీ.వేణుగోపాల్‌కు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి గాంధీభవన్‌కు చేరుకుని సునీల్ టీమ్ అందజేసిన రిపోర్టుపై మేధోమథనం చేశారు. ఇదిలా ఉంటే ఈనెలలోనే మొదటి జాబితాలో కొన్ని అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అలాగే బీఆర్ఎస్‌లో కూడా ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే సీఎం కేసీఆర్ కూడా అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉందని చర్చ నడుస్తోంది.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు చిరస్మరణీయం




**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి జయశంకర్ సార్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్ర పాలకుల పెత్తందారి విధానాలను వ్యతిరేకిస్తూ, నిధులు, నియామకాలలో తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలపై గళం విప్పి తెలంగాణ రాష్ట్ర సహకారం కోసం చివరి క్షణం వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని, ఆయన ఆశయాల కోసం ఆకాంక్షల కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ గోవర్ధనగిరి, కార్పొరేటర్లు దొంతిరి హరి శంకర్ రెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి, కౌడే పోచయ్య, బచ్చ రాజు, సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బండా రవీందర్, రఘు వర్ధన్ రెడ్డి డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన.. ఆదివాసీలకు న్యాయం జరగాలంటే

# కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశంలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి**

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశం కీసరలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ తో పాటు కలసి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... గిరిజన, ఆదివాసీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది. ఈ దేశంలో హరిజన, గిరిజన, ఆదివాసీలు, బడుగు బలహీన వర్గాలు ఈరోజు విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో ఎంతోమంది అభివృద్ధి చెందారంటే అది కాంగ్రెస్ సారధ్యంలోని పండిట్ జవహర్లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ ప్రభుత్వాలు తీసుకున్న ఎన్నో విప్లవాత్మక నిర్ణయాల వల్లనే... కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను సమానంగా చూస్తుంది కాబట్టే అన్ని కులాలు, మతాలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. గత పదేళ్లుగా రాష్ట్రంలో, దేశంలో అధికారంలో ఉన్న బి ఆర్ యస్, బిజెపి ప్రభుత్వాలు గిరిజన, ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. గిరిజనులకు, ఆదివాసీలకు మధ్య గొడవలు పెట్టి వారికి దక్కాల్సిన రిజర్వేషన్ లను దక్కనీయకుండా



కుట్రలు చేస్తున్నారు. మన మేడ్చల్ నియోజకవర్గంలో ఎన్నో కంపెనీలు మన భూములను త్యాగం చేయడం ద్వారా ఏర్పడినవి.కానీ మన మేడ్చల్ నియోజకవర్గ యువతకు ఆ కంపెనీలలో ఉద్యోగాలు కల్పించడం లేదు. నా పోరాటమంతా మన దగ్గర ఏర్పాటైన కంపెనీలలో స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసమే... కార్మిక శాఖ మంత్రిగా కూడా ఉన్న మన మంత్రి మల్లారెడ్డి స్థానిక యువకులను గాలికొదిలేయడం సిగ్గుచేటు. కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తేనే గిరిజన, ఆదివాసీ సోదరులు మళ్ళీ వారికి న్యాయంగా దక్కాల్సిన రిజర్వేషన్ లను పొంది పునర్వైభవం పొందుతారు. కాబట్టి మీరందరూ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు వాడవాడలా తిరిగి కృషి చేయాలి. మేడ్చల్ నియోజకవర్గ చరిత్రలో మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన హరి వర్ధన్ రెడ్డి కి నియోజకవర్గ ఎస్టీ సెల్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ధీరావత్ రవీందర్ నాయక్, మేడ్చల్, మూడు చింతలపల్లి, ఘట్కేసర్ మండలాలు, నాగారం, పోచారం మున్సిపాలిటీలు, పీర్జాదిగూడ, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మాలోత్ ఆకాష్ నాయక్, ధారావత్ నరేష్ నాయక్, బానోత్ శ్రవణ్ నాయక్, రాత్లావత్ పాండు నాయక్, గుగులోత్ విజయ్ నాయక్, మాలోత్ సైదానాయక్, నర్సింగ్, నియోజకవర్గంలోని ఎస్టీ సెల్ నాయకులు రామవత్ చందర్ సింగ్ నాయక్, మాలోత్ రవి నాయక్, బోడ సుమన్ నాయక్, ధీరావత్ అనిల్ నాయక్, వర్త్య దేవ్ సింగ్ నాయక్, శతావత్ శ్రీకాంత్ నాయక్, మాలోత్ వినోద్ నాయక్, గూగులోతు నరేందర్ నాయక్, రామావత్ మల్లికార్జున్ నాయక్, కార్యకర్తలు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ఘటం కుండతో బోనం..





**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో మహంకాళి అమ్మవారికి ఘటం కుండతో మొదటి బోనం సమర్పించిన దూడల విష్ణు గౌడ్ దంపతులు... వారితో పాటు స్థానిక కార్పోరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్, నాయకులు కొత్త కిషోర్ గౌడ్, దానగళ్ళ యాదగిరి, మరాటి మల్లేష్, అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు దాస్, గౌడిశాల శ్రీనివాస్, అఫ్జల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి

# పాలాభిషేకం



**జయభేరి, ఘట్కేసర్ :**

ఘట్కేసర్ మున్సిపాలిటీ RTC కార్మికుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి KCR చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఘట్కేసర్ మున్సిపల్ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, BRS అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... ఉద్యమ సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నిలబెట్టుకోవడం సంతోషంగా ఉంది. మా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించడం సంతోషంగా ఉంది. రానున్న అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు పెట్టేందుకు తీసుకున్న నిర్ణయంతో కార్మికులకు ఎంతో మేలు కలుగుతుంది. కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారడం సంతోషంగా ఉంది. సీఎం కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం అని టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడంపై ఆర్టీసీ ఉద్యోగులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మేలును ఎన్నటికీ మరువలేమని, జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని రాష్ట్ర సర్కారు ప్రకటించడంపై సంస్థలోని ఉద్యోగులు, కార్మికుల్లో సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ రాష్ట్ర కేబినేట్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం. ఎన్నో ఏండ్లుగా కార్మికుల పడుతున్న శ్రమకు దక్కిన ఫలితం. 43 వేల మందికి పైగా ఆర్టీసీ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండినయ్. ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించడం వల్ల వారిలో భరోసా కనబడుతుంది. ఇక నుంచి ఉద్యోగులకు పెన్షన్, ఇతర వసతులు అందుతయ్. ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,కడుపొల్లా మల్లేష్ గారు, బేతల నర్సింగ్ రావు గారు, RTC ఉద్యోగులు, BRS నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# 5 లక్షల ఉచితఆరోగ్య భీమా

**జయభేరి, హైదరాబాద్ :**

60 సంవత్సరాలు వయసు పైబడిన భారత పౌరులందరికీ " 5 లక్షల రూపాయల ఉచితఆరోగ్య భీమా " ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భవ పథకం ఇప్పుడు *ABHA హెల్త్ కార్డు గా మార్చబడింది..... వెబ్సైట్ ఓపెన్ అయింది.. ఇందులో రిజిస్టర్ అయిన వారికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ఐదు లక్షల రూపాయల ఆయుష్మాన్ ABHA హెల్త్ కార్డ్ లభిస్తుంది.. 5 లక్షల రూపాయల ఆరోగ్య భీమా లభిస్తుంది . ఇందులో ఇచ్చిన లింక్ ని క్లిక్ చేసి మీ ఆధార్ నెంబరు టైప్ చేసి సబ్మిట్ చేసిన తర్వాత ఆధార్ కార్డు లింక్ అయ్యి ఉన్న ఫోన్ నెంబర్ కు ఓటిపి వస్తుంది ఆ ఓటిపి ని మరల టైప్ చేసిన తర్వాత మీ ఫోన్ నెంబర్ ను టైప్ చేయమని చెప్పి అడుగుతుంది మీ ఫోన్ నెంబర్ లో నమోదు చేసిన తరువాత మరలా ఓటిపి వస్తుంది ఆ ఓటిపి కూడా నమోదు చేస్తే మీ ఫోటో తో కూడిన ఆయుష్మాన్ హెల్త్ కార్డు మీరు వెంటనే డౌన్లోడ్ చేసుకోవచ్చు... Central Government వారి ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ప్రతి ఆరోగ్యశ్రీ హాస్పిటల్ లో చెల్లుబాటు అవుతుంది.కేంద్ర ప్రభుత్వం ఉచితంగా 5 లక్షల రూపాయల హెల్త్ కార్డు ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ఇవ్వడం జరుగుతుంది.దీనికి ఆధార్ కార్డ్ నెంబర్ మరియు ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేసి ఉండాలి. అప్లై చేసుకున్న ఒకే ఒక్క నిమిషాల్లో హెల్త్ కార్డు వస్తుంది.

## బహుజన నాయకుల్లారా

# ఏకం కండి

**అంబేద్కర్ ఆశించిన నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేయండి - నత్తి మైసయ్య**



**జయభేరి, మేడిపల్లి :**

అంబేద్కర్ ఆశయ సాధన సంఘం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకునే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ఆదివారం 233వ వారంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య పాల్గొని మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితం మొత్తాన్ని త్యాగం చేసినాడు అని, నేడు ఆ జాతులు అంబేద్కర్ ఆశించిన నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చాడు. దేశ జనాభాలో 80 శాతం ఉన్న బహుజనులు స్వార్థ రాజకీయ నాయకుల వలలో పడకుండా బహుజనుల అభ్యున్నతి కోసం మనం అందరం ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్రఅధ్యక్షులు ఇటికాల రవీందర్ పాల్గొని మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల ద్వారా అనేక హక్కుల పొంది మన అభిప్రాయాలను మన సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే అవకాశం లభించిందని అది రాజ్యాంగం ద్వారా మనకు లభించిన గొప్ప అవకాశం గా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూ హక్కుల పరిరక్షణ సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, రాపోలు శ్రీరాములు, మందుల సూర్య కిరణ్, జి. యాకయ్య, కొంపెల్లినరేష్, జై భీమ్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచుర్యం పొందిన పాటలు ఇవే...



ప్రజా గాయకుడు గద్దర్ (74) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం (ఆగస్టు 6) కన్నుమూశారు. తన పాటలతో, రచనలతో పీపుల్స్ వార్ నుంచి తెలంగాణ ఉద్యమం వరకు ప్రజల్లో చైతన్యం రగిలించారు గద్దర్. తన కలం, గలంతో ఉద్యమాలను ఉరకలెత్తించారు. అదే క్రమంలో ఉర్రూతలూగించేలా గీతాలను అందించారు. 1979 సంవత్సరంలో ‘మాభూమి’ సినిమాలో ‘బండెనక బండి కట్టి.. పదహారు బండ్లు కట్టి’ అనే పాట పాడారు గద్దర్. నిజాం పాలకుల దురాగతాలను వివరించారు. ప్రజలు ఉద్యమించాలంటూ ఆ పాటతో పిలుపునిచ్చారు. ఆ ఒక్క పాట నిజాం వ్యతిరేక ఉద్యమానికి మరింత ఊపు తెచ్చింది. గ్రామగ్రామాన ప్రాచుర్యం పొందింది. ప్రజల్లో ఉద్యమ కాంక్షను రగిల్చింది. అంతకు ముందు 1971లోనే ‘ఆపరా రిక్షా’ చిత్రంలో ఓ పాట రాశారు గద్దర్. ఆ తర్వాత గద్దర్ పేరుతో తన మొదటి ఆల్బమ్ చేశారు. గుమ్మడి విఠల్ రావుగా ఉన్న ఆయన పేరు ఈ ఆల్బమ్ తర్వాతే ‘గద్దర్’గా మారింది. 1995లో ‘ఒరేయ్ రిక్షా’ సినిమా కోసం ‘మల్లె తీగకు పందిరి వోలె’ (నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా) అంటూ సెంటిమెంట్ పాట రాశారు గద్దర్. చెల్లెలిపై అన్నకు ఉన్న మమకారాన్ని తన అందమైన మాటలతో ఆవిష్కరించారు. అదే చిత్రంలో మరిన్ని పాటలు కూడా రాశారు గద్దర్. మల్లె తీగకు పందిరి వోలే పాటకు గాను గద్దర్‌కు నంది అవార్డు వచ్చింది. అయితే, ఆయన దాన్ని తిరస్కరించారు. 2011లో ‘జై బోలో తెలంగాణ’ సినిమా కోసం గద్దర్ రచించి, పాడిన ‘పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగాణ మా’ పాట ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ఉరకలెత్తించింది. అప్పటికే ఉద్యమం ఉద్ధృతంగా సాగుతుండగా.. దానికి గద్దర్ గీతం మరింత ఊపు తీసుకొచ్చింది. తెలంగాణలో వాడవాడలా ఈ పాటే వినిపించింది. తెలంగాణ ఉద్యమంలో ఈ పాట కీలక పాత్ర పోషించింది. ఆ ఏడాది ఈ పాటకు కూడా నంది అవార్డు దక్కించుకున్నారు గద్దర్.



## గ్లామర్ డోస్ పెంచుతోన్న బేబమ్మ..

ఉప్పెన సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది కృతి శెట్టి. మొదటి సినిమాతోనే సూపర్ సక్సెస్ అందుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత వరుస అవకాశాలతో దూసుకుపోతుంది. శ్యామ్ సింగరాయ్, బంగర్రాజు చిత్రాలతో హిట్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత వరుసగా ఫ్లాపులను ఖాతాలో వేసుకుంది. తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళంలోనూ అవకాశాలు అందుకుంటుంది కృతి శెట్టి. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో కేవలం ఒక్క సినిమా మాత్రమే ఉంది. తమిళంలో సూర్యకు జోడిగా నటిస్తోంది. అలాగే మలయాళంలో యంగ్ హీరోతో పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ నెట్టింట వైరలవుతున్నాయి. గ్లామర్ లుక్ లో కృతి శెట్టి మరింత అందంగా కనిపిస్తుంది. గ్లామర్ డోస్ పెంచుతోన్న బేబమ్మ.. కృతి శెట్టి లేటేస్ట్ క్రేజీ ఫోటోస్ వైరల్..



## బాలీవుడ్ సినిమాలపై మోజుతో సౌత్ దూరం పెట్టేసిన రకుల్..

షార్ట్ టైమ్‌లోనే స్టార్ లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రకుల్ ప్రీత్ సింగ్... సడన్‌గా సౌత్ సినిమాకు దూరమయ్యారు. బాలీవుడ్ ఆశలతో నార్త్ బాట పట్టిన ఈ బ్యూటీకి అక్కడ కూడా అనుకున్న స్థాయిలో హైప్ రాలేదు. దీంతో అమ్మడి కెరీర్ స్లో అయ్యింది. అయినా సరే సౌత్ సినిమాలు మాత్రం ఓకే చేయటం లేదు. సోషల్ మీడియాలో హడావిడి చేస్తున్నా... సిల్వర్ స్క్రీన్ మీద మాత్రం ఈ బ్యూటీ జోరు పెద్దగా కనిపించటం లేదు.సౌత్‌లో స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్... బాలీవుడ్‌లో మాత్రం ఆ రేంజ్ ఫామ్ చూపించలేకపోతున్నారు. అజయ్ దేవగన్ అండతో అవకాశాలు వస్తున్నా..స్టార్ హీరోయిన్ అన్న ట్యాగ్ మాత్రం అందటం లేదు. బాలీవుడ్ ఆశలతో సౌత్ సినిమాకు దూరమవ్వటంతో ఇక్కడ కూడా ఈ బ్యూటీ అవకాశాలు తగ్గిపోయాయి. ర్త్ మీద ఆశలతో సౌత్ సినిమాకు దూరమైన రకుల్... సౌత్‌లో అవకాశాలు తగ్గిపోయాయన్న విషయాన్ని మాత్రం అంగీకరించటం లేదు. రీసెంట్ టైమ్స్‌లో ఈ బ్యూటీ నటించిన బాలీవుడ్ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీ బాట పట్టాయి. దీంతో రకుల్ కెరీర్ క్లైమాక్స్‌కు వచ్చినట్టేనా అన్న డిస్కషన్ మొదలైంది. ఈ టైమ్‌లో అయిన సౌత్ రీ ఎంట్రీ గురించి ఆలోచిస్తారా అన్న చర్చ కూడా జరుగుతోంది. ఆ మధ్య సౌత్ సినిమా చేయకపోవడానికి కారణం ఏంటని అడిగిన మీడియాకు దిమ్మ తిరిగిపోయే ఆన్సర్ ఇచ్చారు రకుల్. సౌత్ మేకర్స్ నుంచి ఇంట్రస్టింగ్ సినిమాలేవి రావటం లేదని.. అందుకే ఇక్కడ సినిమాలు చేయటం లేదన్నారు రకుల్. నిజంగానే రకుల్‌కు అలాంటి ఆఫర్స్ రావటం లేదా..? లేక ఎవరు ఆఫర్స్ ఇవ్వటం లేదు కాబట్టి రకుల్ అలా కవర్ చేస్తున్నారా..? సిల్వర్ స్క్రీన్ మీద బిజీగా లేకపోయినా... సోషల్ మీడియాలో మాత్రం యమా యాక్టివ్‌గా కనిపిస్తున్నారు ఈ బ్యూటీ. వరుసగా వెకేషన్ అప్‌డేట్స్ షేర్ చేస్తూ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా వస్తున్న గ్లామర్ ఇమేజ్‌ను సిల్వర్ స్క్రీన్ మీద క్యాష్ చేసుకునే ప్లాన్‌లో ఉన్నారు రకుల్.

## భోళా శంకర్ మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్

### స్టైలిష్ లుక్‌లో చిరు..



ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా ఆగస్ట్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. వాల్తేరు వీరయ్య సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకున్న చిరు.. ఇప్పుడు భోళా శంకర్ సినిమాతో మరో హిట్ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తోన్న సినిమా భోళా శంకర్. డైరెక్టర్ మెహర్ రమేశ్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీలో మిల్కీబ్యూటీ తమన్నా కథానాయికగా నటిస్తోండగా.. కీర్తి సురేష్, సుశాంత్ కీలకపాత్రలలో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, ట్రైలర్ సినిమాపై మరింత క్యూరియాసిటిని పెంచేశాయి. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా ఆగస్ట్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. వాల్తేరు వీరయ్య సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకున్న చిరు.. ఇప్పుడు భోళా శంకర్ సినిమాతో మరో హిట్ కొట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా నుంచి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. ట్రైలర్ లో ప్రదర్శించిన కొత్త పాట కొట్టూరా కొట్టు తీనుమారు ప్రీ రిలీజ్ ఈవెంట్లో రిలీజ్ చేశారు. ఈ సినిమాను ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. తమిళంలో సూపర్ హిట్ అయిన వేదాళం సినిమాకు రీమేక్ గా తీసుకువస్తున్నారు డైరెక్టర్ మెహర్ రమేశ్. సీబీఎఫ్‌సీ ప్రకారం ఈ సినిమా నిడివి 160 నిమిషాలు అంటే 2 గంటల 40 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగు వెర్షన్‌లో చిరంజీవి ఇమేజ్, తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా మార్పులు చేశాడట డైరెక్టర్ మెహర్ రమేశ్. ఈ చిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. మురళీ శర్మ, రఘుబాబు, రావు రమేశ్, వెన్నెల కిశోర్, శ్రీముఖి, బిత్తిరి సత్తి, రష్మీ గౌతమ్ నటించిన ఈ సినిమా త్వరలోనే అడియన్స్ ముందుకు రాబోతుంది. ఇప్పటికే థియేటర్ల వద్ద భోళా శంకర్ మేనియా మొదలైంది.

## ఇది పుష్పగాడి రూలు.. పష్ప 2 ఆలస్యమవుతుందా?



అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2 చిత్రం రెండో దశ షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. అయితే ఈ చిత్రం విడుదల ఆలస్యమవుతుందా అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు. ఇప్పటికే మేలుకో పుష్ప అంటూ ట్వీట్స్ తో మోత మోగించారు. నిజానికి బాహుబలి సినిమా తర్వాత పాన్ ఇండియా సినిమాలుగా ప్రెజెంట్ చేయబడిన సౌత్ ఇండియన్ సినిమాలు చాలా తక్కువ. కానీ పాన్ ఇండియా లెవల్లో విడుదలై భారీ బాక్సాఫీస్ విజయాన్ని సాధించొచ్చని పుష్ప సినిమా చూపించింది. కొవిడ్ తర్వాత విడుదలైన ఈ సినిమా ఎవరూ ఊహించని సక్సెస్ చూసింది. ఇక నార్త్ ప్రేక్షకులు అయితే.. పుష్ప క్యారెక్టర్ కు అడిక్ట్ అయిపోయారు. సౌతిండియా సినిమాలపై నార్త్ ఇండియన్ ప్రేక్షకులకు భారీ అంచనాలు క్రియేట్ చేసిన చిత్రం పుష్ప. ఆ తర్వాత కేజీఎఫ్ 2, కాంతార, ఆర్ఆర్ఆర్, విక్రమ్, సీతా రామమ్ వంటి కొన్ని సినిమాలు ఆ అంచనాలను సజీవంగా ఉంచాయి. సౌత్ ఇండియన్ సినిమా పై ఆశలు రేకెత్తించిన పుష్ప సినిమా రెండో భాగం రూపొందుతుండగా, మొదటి పార్ట్ కంటే ఎక్కువ శ్రద్ధతో, బడ్జెట్ తో గ్రాండ్ గా సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ అక్టోబర్ 2022లో ప్రారంభమైంది. షూటింగ్ కంటిన్యూగా జరుగుతున్నప్పటికీ సినిమా షూటింగ్ మాత్రం ఇంకా పూర్తి కాలేదు. దర్శకుడు సుకుమార్ కథ, సినిమాటోగ్రఫీలో మార్పులు చేర్పులు చేయడంతో సినిమా షూటింగ్ ఆలస్యమైంది. పుష్ప 2 ట్రైలర్ మూడు నెలల క్రితం విడుదలైంది. ట్రైలర్ చూసిన చాలా మంది సినిమా షూటింగ్ అయిపోయిందని అనుకున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్ ఇంకా పూర్తి కాలేదు, రెండో దశ షూటింగ్ ఇప్పుడే మొదలైంది. ఈ చిత్రం రెండో దశ షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీ లో ప్రారంభమైంది. కొన్ని వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రం షూటింగ్ దగ్గర పడింది. కానీ పాటల షూటింగ్, కొంత ప్యాచ్ వర్క్ పెండింగ్‌లో ఉంది. కొన్ని ఫైట్స్ కూడా చిత్రీకరించాల్సి ఉందని అంటున్నారు. అందుకే ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. సుమారు 60 శాతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్టుగా ఉంది. దీంతో విడుదల ఆలస్యమవుతుందా అని చర్చ మొదలు పెట్టారు బన్నీ ఫ్యాన్స్. ఇప్పటికే.. మేలుకో పుష్ప అంటూ హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ చేశారు. అల్లు అర్జున్ ను తెర మీద చూసేందుకు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫహద్ ఫాసిల్, డాలీ ధనంజయ్ కూడా రెండో దశ షూటింగ్‌లో పాల్గొంటారని అంటున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ పూర్తి చేసిన తర్వాత, టీమ్ కొన్ని సన్నివేశాలను అవుట్‌డోర్‌లో షూట్ చేస్తుంది. ఆ తర్వాత సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలవుతాయి. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న పుష్ప చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మించింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు. రష్మిక మందన్న, ఫహద్ ఫాసిల్, డాలీ ధనంజయ్, అనసూయ, రావు రమేష్, సునీల్ ఇంకా పలువురు నటీనటులు ఈ చిత్రంలో నటిస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com